క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

శెట్టూరు: వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం సాధ్యమైందని ఆపార్టీ నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో కొందరు సీనియర్లం అని చెప్పుకుంటూ అమిలినేని ఇచ్చే ప్యాకేజీ కోసం పార్టీ మారినట్లు తెలిపారు. ఇటీవల అబ్దుల్ రజాక్, డీసెంట్ దాదా, మరో రెండు కుటుంబాలు స్వార్థ ప్రయోజనాల కోసం టీడీపీలో చేరితే పచ్చ మీడియాలో 50 కుటుంబాలు చేరినట్లు ప్రచురించడం తగదన్నారు. శెట్టూరులో ముస్లిం మైనార్టీలంతా ఐక్యంగా ఉన్నామని, కేవలం నాలుగు కుటుంబాలు పార్టీ మారితే ఒరిగిందేమీలేదన్నారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని అనుచరులు, పచ్చ మీడియా దుష్ప్రచారం చేసినంత మాత్రాన నష్టమేమీలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాబాబ్ రఫీ, చికెన్ రఫీ, మహమ్మద్, హాసిం, జమీర్, లతీఫ్, సుకూర్, అమానుద్దీన్, మునీర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధ్యాత్మిక, నైతిక విలువలపై శిక్షణ



ర్యాలీ చేస్తున్న బీబీఎస్ విద్యార్థులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని నేసేపేటలోని ఎఫ్రతా ప్రార్థన మందిరంలో దాదాపు 500 మంది పిల్లలకు మంచి నడవడిక, ఆధ్యాత్మికత బోధనపై పాస్టర్ శామ్యూల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. దాదాపు 24 ఏళ్ల నుంచి విరామ బైబిల్ స్కూల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, టీచర్లు, పరిచారకులు వైజాగ్ రిబ్కా, రవి పాల్గొన్నారు.

గ్రామాల్లో చిచ్చు పెడుతున్న అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్: గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి అమిలినేని చిచ్చుపెడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్దిలో వర్షపునీరు వెళ్లడానికి కాలనీవాసులు కాలవ తవ్వారు. శుక్రవారం టీడీపీ అభ్యర్థి రోడ్‌షో ఉందని కాలువను పూడ్చివేశారు. దీనిపై కాలనీవాసులు, టీడీపీ నాయకులకు మధ్య ఘర్షణ జరిగింది. ఇలా ప్రతి గ్రామంలో గొడవలు పెడుతున్నారని ప్రజలు అంటున్నారు.

హనుమాపురంలో డీఎస్పీ పల్లె నిద్ర



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

కణేకల్లు: ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన ఎన్.హనుమాపురంలో శనివారం రాత్రి డీఎస్పీ పల్లె నిద్ర చేశారు.ఈసందర్భంగా ఆయన ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని సూచించారు. రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వర్షం కురవాలని సామూహిక నమాజ్



వర్షం కోసం సామూహిక నమాజ్ చేస్తున్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బళ్లారి రోడ్డు, కణేకల్లు రోడ్డులోని ఈద్గా మైదానాల్లో శనివారం ఉదయం ముస్లిం లు వర్షం కోసం సామూహిక ప్రత్యేక నమాజ్ (నమాజ్ ఏ ఇస్తేకా) చేశారు. నమాజ్‌కు భారీ సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. మత గురువుల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. జామియా మసీదు ఇమామ్ ముస్తఫా ఏజాజ్ అహ్మద్, ప్రభుత్వ ఖాజీ సైపుల్లా ప్రత్యేక నమాజ్ గురించి వివరించారు. మౌలానా జుబేర్ సామూహిక ప్రత్యేక నమాజ్ చదివించారు. హాఫీజ్ రహంతుల్లా అష్రఫీ కుద్బా వినిపించారు. అనంతరం మక్కా మసీదు ఇమామ్ ముఫ్తీ నూర్‌మహమ్మద్ వర్షం కోసం కన్నీటితో దువా పఠించారు. కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానంలో హఫీజ్ రెహాన్ మదనీ జామై సామూహిక నమాజ్ చేయించగా మౌలానా నసీమ్ జామై కుద్బా ప్రసంగం వినిపించి దువా చేశారు. ప్రార్థనల అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మహమ్మద్ రఫీక్, అబుబక్కర్, అమానుల్లా, సోహేల్, ఖాసీం ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు.

నియోజకవర్గ ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య



కంబదూరులో రంగయ్యకు ఘన స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కంబదూరు: జగనన్న పాలనలో నియోజకవర్గానికి రూ.4 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేశాం.. పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు వర్తింపజేశాం..వైఎస్సార్‌సీపీ చేసిన మంచిని గుర్తు పెట్టుకొని ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీకి నియోజకవర్గ ప్రజలే స్టార్ క్యాంపెయినర్లని, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. శనివారం గుద్దెళ్ల, మర్రిమాకులపల్లి, కదిరిదేవరపల్లి, యర్రబండ, ఓబిగానిపల్లి, జక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి, కంబదూరు, తిమ్మాపురం, అండేపల్లి గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. అభ్యర్థి రంగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ రూ.కోట్లు ఖర్చు చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధితో దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ప్రజల మధ్య ఎన్నడూలేని వ్యక్తి, ప్రజా సమస్యలు పట్టని టీడీపీ అభ్యర్థికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

వార్డు మెంబర్‌గా కూడా గెలవని వ్యక్తి టీడీపీ అభ్యర్థి..

నియోజకవర్గంలో ఓటరు కాదు, కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవని వ్యక్తి టీడీపీ అభ్యర్థి అమిలినేని అని పార్టీ నేత ఉమామహేశ్వర నాయుడు అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిచిన తర్వాత నియోజకవర్గంలో 114 చెరువులకు నీరిచ్చేది మనమేనన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేది కూడా మనమేనన్నారు. టీడీపీలో ఆరేళ్లు కాంట్రాక్టర్‌గా పని చేసి, చెరువులకు నీరిస్తానని చెప్పి చేతులెత్తేశాడన్నారు. దోపిడీ చేసేందుకు టీడీపీ అభ్యర్థిగా వచ్చాడని, ఊరి బయట డేరా వేసుకొని ఉన్నాడని, మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే డేరా తొలగించుకొని పారిపోతాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, నృత్య అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా కార్యదర్శులు గోవిందు, హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నీలి శంకరప్ప, నాయకులు తిమ్మరాయుడు, చందన శివాజీ, మల్లూరి వెంకటేశులు, బిక్కి హరి, పరంధామరెడ్డి, ప్రియాంక, డాక్టర్ బొమ్మయ్య, చిక్క నాగన్న, కుర్లపల్లి మంజు, ఓబన్న, నారప్ప, సుధీర్, లింగమూర్తి, ఆదెప్ప, మైనార్టీ నాయకులు ఫయాజ్, దాదు, సర్పంచులు హరినాథ్, చంద్రశేఖర్, అమర్, బాపూజీ, గొల్లపల్లి రామాంజనేయులు, ఎంపీటీసీలు మీ సేవ కుమార్, బసప్ప, మల్లేశ, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు ధనరాజ్, వెంకటప్ప, విల్సన్, క్రాంతి, పలువురు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా



ఎన్నికల ప్రచారం చేస్తున్న తలారి ఉషా

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కంబదూరు: టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మర్రిమాకుల పల్లిలో టీడీపీ నుంచి భజంత్రి సత్యనారాయణ, బోయ మహలింగప్ప, కాంగ్రెస్ నుండి గొల్ల గోపాలప్ప, కుందుర్పి మండలం బసాపురానికి చెందిన నీరుగంటి ధనుంజయ, ఓబిగానిపల్లికి చెందిన గురుస్వామి వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సతీమణి ఉష కోరారు. శనివారం మున్సిపాలిటీలోని 18వ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి తలారి రంగయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహాలక్ష్మి, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు తిరుమల వెంకటేశులు, తలారి శ్రీకాంత్, గణేష్, సత్తి, నాయకురాలు దివ్య, నాయకుల పాల్గొన్నారు.

చంద్రబాబు దళితుల ద్రోహి

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



'దళిత జాతి ఐక్యత చాటుదాం' పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: టీడీపీ అధినేత చంద్రబాబు దళితుల ద్రోహి అని, ఆయన హయాంలో ఎస్సీలపై దాడులు, అఘాయిత్యాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మెట్టు నివాసం వద్ద 'దళిత జాతి ఐక్యత చాటుదాం' అనే పోస్టర్లను విడుదల చేశారు. ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబుళేసు, రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, దళిత నాయకుడు బేలోడు రామాంజనేయులుతో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ఎన్నికలు దగ్గరపడేకొద్దీ ఎస్సీలు గుర్తుకు వచ్చారన్నారు. రాజధాని ప్రాంతంలో ఎస్సీలకు ఇళ్లపట్టాలు ఇస్తామంటే అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు అని విమర్శించారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా..? అంటూ పెత్తందార్ల భావాజాలం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చాక దళితులపై దాడులు తగ్గాయన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో మార్పు చూస్తున్నామంటే అది సీఎం జగన్ చలువేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి .. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ ప్రతి సందర్భంలోనూ వారికి పెద్దపీట వేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అంబేడ్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారన్నారు.

కాలవను చిత్తుగా ఓడిద్దాం.. : టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులును చిత్తుగా ఓడించి, మంచికి మారుపేరుగా నిలిచిన మెట్టు గోవిందరెడ్డి విజయానికి దళితులంతా కృషి చేయాలని ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, బేలోడు రామాంజనేయులు, మాజీ జెడ్పీటీసీ గోవిందప్ప, కలుగోడు రామాంజనేయులు, గుమ్మఘట్ట రాజులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలో వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీ సాధించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అడ్వొకేట్ అశ్వర్థనారాయణ, బీటీపీ హనుమంతు, వన్నూర్‌స్వామి, కొల్లప్ప, భూపసముద్రం మల్లేషి, వన్నూరుస్వామి, సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది రాముడి పాలన..బాబుది రాక్షస పాలన



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు

- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: వైఎస్ జగన్‌ది రాముడి పాలన.. చంద్రబాబుది రాక్షస పాలన అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. టీడీపీకి పొరపాటున ఓటేస్తే జన్మభూమి కమిటీలు మళ్లీ కొని తెచ్చుకున్నట్లేనని అన్నారు. శనివారం డీ హీరేహాళ్ మండలంలోని కల్యం, తమ్మేపల్లి, మురడి, హనుమాపురం, ఎస్ ఆర్ కోట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఏ పథకం కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రతి పథకానికీ ధరకట్టి పేదల రక్తాన్ని జలగల్లా పీల్చేవారని విమర్శించారు. నాటి టీడీపీ రాక్షస పాలన మళ్లీ కావాలో, పైసా అవినీతికి తావులేకుండా డీబీటీ పద్ధతిలో ఇంటిముంగిటకే సంక్షేమ పథకాలు చేర్చిన జగనన్న పాలన కావాలో ఓటర్లే ఆలోచించుకోవాలని అన్నారు.

జగన్ చెప్పాడంటే చేసి తీరుతాడు...

కులం, మతం, పార్టీలు ఇలా ఏవీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా సీఎం వైఎస్ జగన్ అన్ని రకాల సేవలు అందిస్తున్నారని మెట్టు గోవిందరెడ్డి గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అక్క, చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజల బిడ్డల భవిష్యత్ గురించి ఆలోచించే సీఎం జగన్ మాత్రమేనన్నారు. ఆయన చెప్పారంటే.. ఎంత కష్టమైనా చేసి తీరుతారన్నారు. 58 నెలల పాలన కాలంలో 24 నెలలు కరోనాతోనే గడిచిపోయిందన్నారు. అయినా రాష్ట్రాన్ని కాపాడుకుంటూ వచ్చారన్నారు. సంక్షేమ పథకాలు కూడా ఎక్కడా ఆపకుండా అమలు చేశారన్నారు. మరో వారం రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తులపై రెండుసార్లు బటన్ నొక్కి వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ రవీంద్రారెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్ర, సర్పంచులు సుదర్శనరెడ్డి, మల్లికార్జున, పరమేశ, నాగరాజు, శివరామిరెడ్డి, గంగప్ప, పెద్ద అంజినయ్య, మల్లికార్జున, ఎంపీటీసీలు కల్యం సురేష్, ఎర్రిస్వామి, గోవిందు, సంజీవకుమార్, నాయకులు మాజీ ధర్మకర్త పద్మనాభరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, మహేష్‌బాబు, తొండ వెంకటేశులు, శివారెడ్డి, తిమ్మారెడ్డి, భీమరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లోకేష్, చిత్రయ్య, ఈశ్వరరెడ్డి, సురేష్‌యాదవ్, జయరామిరెడ్డి, హిర్దేహాళ్ మంజు, సింగాడి మంజు, ప్రకాష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక





వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: మండలంలోని బ్రహ్మసముద్రానికి చెందిన టీడీపీ కార్యకర్తలు బోయ ఆంజనేయులు, బోయ నారాయణ, బోయ చిక్కన్న, బోయ పెన్నోబులేసు, బోయ వన్నూరుస్వామి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, మాబ్బాషా, వీరాచారి పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని మెచ్చిరిలో యువనాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన ఆరు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో శనివారం చేరాయి. పార్టీలోకి చేరిన గొల్ల భీమన్న గౌడ్‌తో పాటు దళిత నాయకులు సంజీవ, బసవరాజు, మర్రిస్వామి, లక్ష్మన్న, తిప్పేస్వామి మాట్లాడుతూ పార్టీలు, కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమప్ప, నాగరాజు, ఆంజనేయ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

గుమ్మఘట్ట: మండలంలోని బేలోడు గ్రామ వలంటీర్లు ఎంపీడీఓ గౌరిదేవికి రాజీనామా లేఖలను శనివారం అందించారు. పరంధామ, బొమ్మయ్య, తిలక్‌రెడ్డి, లింగారెడ్డి, కనకన్న,శివ, తిలక్‌రెడ్డి రాజీనామా చేశారు.

కణేకల్లు: మండలంలోని తుంబిగనూరు, యర్రగుంట, మాల్యం గ్రామానికి చెందిన వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు.

ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం



బసంపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కుందుర్పి: మండలంలోని మలయనూరు, జంబుగుంపల, కుందుర్పి, బసాపురం, ఎనుములదొడ్డి, తెనగల్లు తదితర పంచాయతీల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని శనివారం ప్రచారం చేశారు. మలయనూరులో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కరిగానిపల్లిలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎనుములదొడ్డిలో సర్పంచ్ విజయ్, కుందుర్పిలో మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, అప్పిలేపల్లిలో సర్పంచ్ అతావుల్లా ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

శెట్టూరు: మండలంలోని బసంపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు పోస్టు కిష్టప్ప, హరినాథ్ రెడ్డి, తిప్పేస్వామి, ఎంఎస్ హనుమంతరాయుడు, రామాంజనేయులు, వీరాంజనేయులు, శ్యాం సుందర్, టైలర్ వన్నూరుస్వామి, సుధాకర్, లింగప్ప, రఘు, నరసింహులు, నాగేంద్ర, రఫి తదితరులు పాల్గొన్నారు.


రుక్మిణి పాండురంగస్వామికి ఏకాదశి పూజలు



ప్రత్యేక అలంకరణలో రుక్మిణీ పాండురంగస్వామి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు రుక్మిణీ పాండురంగ స్వామికి శనివారం ఏకాదశి పూజలు చేశారు. ఉదయం 6 గంటలకు ప్రత్యేకజలంతో స్వామికి అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ చేశారు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి తులసి మాలధారణకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాత్రి పల్లకీ ఉత్సవం నిర్వహించారు.

శేషవాహనంపై విహరించిన శ్రీవారు



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీవారు సూర్యప్రభ వాహనం, శేష వాహనంపై ఊరేగారు. అర్చకులు పవిత్ర గంగా జలాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం సూర్యప్రభ వాహనంపై స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటలకు శేషవాహనంపై స్వామిని ఊరేగించారు.

జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవండి



9వ వార్డులో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ, మెట్టు కుశాల్‌రెడ్డి



నేమకల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ పరమేశ్వర

రాయదుర్గంటౌన్: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు స్వాగతించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ, తనయుడు మెట్టు కుశాల్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని 9వ వార్డు, 4వ వార్డు, గౌడ ఇందిరమ్మ లేఅవుట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, తట్టే మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు దివాకర్, బషీర్ అహ్మద్, సిలివేరి జగన్నాథ్, సురేష్, బషీర్, అన్వర్ పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు కుశాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం చేశారు. 2వార్డు, దిగువవీధి, పాత స్టేట్‌బ్యాంకు కాలనీల్లో ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు వై.చంద్రమోహన్‌రెడ్డి, రౌఫ్, అజ్మతుల్లా, గౌస్, చిన్న సర్మాస్, హరి, లోకేష్, ప్రదీప్, కేశవరెడ్డి, లతీఫ్, వన్నూరి తదితరులు పాల్గొన్నారు.

నేమకల్లులో ప్రచారం

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో సర్పంచు పరమేశ్వర ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

మందకొడిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

రాయదుర్గం: రాయదుర్గం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండోరోజు శనివారం మందకొడిగా సాగింది. 182 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పీఓ, ఏపీఓ, ఓపీఓలకు చెందిన 1,105 ఓట్లు ఉండగా, రెండు రోజుల నుంచి 254 మంది ఓటు వినియోగించుకున్నారని ఆర్వో కరుణకుమారి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ బీ శ్రీనివాసులు పరిశీలించారు. అర్బన్ సీఐ శ్రీనివాసులు, పోలీస్‌లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ల ఎన్నికలు సజావుగా జరిగాయి. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 2,127 ఉన్నాయి. ఇందులో పీఓ, ఓపీఓలు 572, ఏపీఓ 994, ఇతరులు 561 ఓట్లు ఉన్నాయి.

పోస్టల్ బ్యాలెట్లపై టీడీపీ కన్ను

- రంగంలోకి ప్రత్యేక బృందాలు
- ఓటుకు రూ. వెయ్యి నుంచి రూ.2 వేలు ఆఫర్
- మాట వినకుంటే వచ్చేది టీడీపీ అంటూ బెదిరింపులు
- రాయదుర్గంలో జోరందుకున్న పోస్టల్ బ్యాలెట్ల వ్యాపారం

రాయదుర్గం: రాయదుర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై టీడీపీ కన్నుపడింది. తన అనుచరవర్గంతో పాటు తెలుగుదేశం పార్టీకి భజన బ్యాచ్‌గా చెప్పుకునే కొందరిని రంగంలోకి దింపి ప్రలోభాలకు తెరలేపారు. ఒక్కో ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు ఆఫర్ చేస్తున్నారు. పోలింగ్ స్టేషన్ ముందు ఓ దుకాణంలో మకాం మార్చి యథేచ్ఛగా పంపకాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శిస్తున్నారు. కళాశాల లోపలికి చొరబడిన కొందరు టీడీపీ కార్యకర్తలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓట్లు అభ్యర్థించారు. దీన్ని వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు, పార్టీ ముఖ్య నాయకులు తప్పుపట్టారు.

ఊపందుకున్న ఓటింగ్..

మొదటి రోజు పీఓ, ఏపీఓ, ఓపీఓల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ మందకొడిగా సాగింది. రెండో రోజు శనివారం పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలిరావడంతో కాస్త ఊపందుకుంది. తొలి విడతలో 1,105 ఓట్లకు చేపట్టిన ఈ పోలింగ్ ప్రక్రియ ఈ నెల 3 నుంచి 6 వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇందులో ఎక్కువ శాతం ఉపాధ్యాయ ఓటర్లే ఉన్నారు. వీరి ఓట్లు సద్వినియోగం చేసుకునేందుకు టీడీపీ భజన బ్యాచ్ కాస్త అడ్డదారులు తొక్కారు. మాట వినని వారిని నేరుగా బెదిరించినట్లు సమాచారం.

కాంట్రాక్ట్ ఉద్యోగులు, అంగన్‌వాడీలకు గాలం..

ఎన్నికల విధుల్లో పాల్గొనే అంగన్‌వాడీ వర్కర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఓట్లు కొనేందుకు పచ్చబ్యాచ్ రంగంలోకి దిగింది. ఆయా సంఘాలకు చెందిన అధ్యక్షులతో మాట్లాడి ప్యాకేజీ ఎర వేస్తున్నారని విమర్శలున్నాయి. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం కుట్ర చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. విందు రాజకీయాలకు సైతం తెరలేపారని అంటున్నారు.

కాంగ్రెస్, టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



అనుంపల్లిలో పార్టీ కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ మంజునాథ



చింతర్లపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ మంజునాథ

శెట్టూరు: మండంలోని అనుంపల్లి, చింతర్లపల్లి గ్రామాల నుంచి సుమారు 31 కుటుంబాలు టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలోకి చేరినవారికి జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న యాదవ్ పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. అనుంపల్లిలో వాల్మీకి కులస్తులు నాగరాజు, వీరభద్రప్ప, వినయ్, శివలింగ, ఈరన్న, అనిల్, మధు, ఆనంద్, సుజాత, తిప్పమ్మ, అనిత, కామాక్షమ్మ, పద్మక్క, లక్ష్మీదేవి, సోమేష్, నరసింహప్ప, గోవిందప్ప, కామాక్షమ్మ, సాగర్, ఉషారాణి, నాగమణి, నాగరాజు, పాలాక్షి, యశోద, నాగరాజు, గోవిందు, రఘురామ్, సాయి కృష్ణ, చింతర్లపల్లిలో మూడు కుటుంబాలు బోయ పాల్గుణ, చాకలి వీరభద్ర, కురుబ ధనుంజయ పార్టీలో చేరారు. సర్పంచ్ పాలయ్య, ఎంపీటీసీ ప్రకాష్, వీరాంజినేయులు, వీరభద్రప్ప, బాలు, వీరారెడ్డి, నరసప్ప, పాలాక్షప్ప, రామన్న, మారెన్న, పూజా పాలయ్య, మంజున్న, శీనప్ప, మీసేవ బాబు, కరియన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు టీడీపీ నాయకుల డబ్బుల ఎర

కుందుర్పి: ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు ఓటర్లకు డబ్బులు ఎర చూపి కండువాలు కప్పుతూ పార్టీలు మారినట్లు చెప్పుకోవడం తగదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్ అన్నారు. ఇటీవల కుందుర్పిలో 45 కుటుంబాలు, బెస్తరపల్లిలో 20, అపిలేపల్లిలో 24, తెనగల్లులో 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అనతి కాలంలోనే టీడీపీ మాయ మాటలు, మోసాలను పసిగట్టి వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతల సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కుందుర్పి ఎస్సీ కాలనీకి చెందిన 20 మంది మహిళలు టీడీపీ నుంచి సర్పంచ్ రామూర్తి, ఎంపీటీసీ సభ్యుడు హను మంతరాయుడు, నారాయణ స్వామి, ఎలక్ట్రీషియన్ నాగేంద్ర సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.



తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరుతున్న కుందుర్పి ఎస్సీ కాలనీవాసులు